# మేరా నామ్ రజూలా



MVS PUBLICATIONS

మధుబాబు

# మేరా నామ్ రజూలా

*(బిందు & షాడో స్పై థ్రిల్లర్)*

రచన:

మధుబాబు

*© Author*
*© Madhu Baabu*
*This digital book is published by -*

*కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.*

*సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.*

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

"ఏం కావాలండీ?"

అన్న మాటలతో ఉలిక్కిపడి తన ఆలోచనల నుంచి బయటపడింది బిందు. ఎదురుగా తెల్లటి దుస్తులు ధరించిన హోటల్ వెయిటర్ నిలబడి వున్నాడు.

తన ఉలికిపాటును అతనికి కనిపించకుండా కప్పిపుచ్చుకుంటూ కాఫీ తీసుకురమ్మని చెప్పింది. వెయిటర్ వెళ్ళిపోయాడు.

హేండ్‌బాగ్ తెరిచి, అందులో నుంచి చిన్న కాగితాన్ని తీసి ఒకసారి చదువుకుంది.

"హోటల్ ఆల్ఫా...విజయవాడ" అని వ్రాయబడివుంది దానిమీద.

వారం రోజుల క్రితం షాడో పంపిన కాగితం అది. అక్కడికి వచ్చి తన కోసం వెయిట్ చేయమని కబురు పంపించాడు.

ఆంధ్రప్రదేశ్ రావటం బిందుకు అదే మొదటిసారి. అందులోనూ విజయవాడను గురించి చాలా చాలా విని వుంది. ప్రత్యక్షంగా చూసేసరికి కొంచెం బెదురుగానే వుందామె గుండెల్లో.

లక్ష్మీ టాకీస్ సమీపంలో ఉంది ఆల్ఫా హోటల్. దాని ముందున్న సెంటర్ వచ్చేపోయే కార్లతోను, లారీలతోను మహా రద్దీగా వుంది. జెట్ విమానాలకంటే వేగంగా నడుస్తున్నాయి రిక్షాలు. సెంటర్ మధ్య వున్న ఆటోమాటిక్ ట్రాఫిక్ లైట్లు పనిచేయటం మాని చాలాకాలం అయింది కాబోలు...ఒక కానిస్టేబుల్ అక్కడ నిలబడి ఆ ట్రాఫిక్ ని కంట్రోలు చేయలేక నానాబాధలు పడుతున్నాడు.

వంటరిగా అక్కడకు రమ్మన్నందుకు, వచ్చి రెండు రోజులైనా కనిపించకుండా పోయినందుకు షాడోను శపిస్తూ అశోకవనంలో సీత అమ్మవారిలా...ఆ ఆల్ఫా హోటల్లో వంటరిగా కూర్చుని వుంది బిందు.

ఆమె పక్కనున్న బల్లలన్నీ కస్టమర్స్ తో కిక్కిరిసి వున్నాయి. వచ్చి టేబిల్ కోసం చూసే ప్రతివ్యక్తి-బిందును పరీక్షగా చూసిగాని అవతలకు కదలటంలేదు.

ఆమె ధరించిన నలుపురంగు కుర్తా, మామిడి చిగురు రంగు పంజాబీ అంగీ....నలుపురంగు పల్లెవాటు...కస్టమర్స్ కళ్ళు చెదరగొట్టేస్తున్నాయి. టైట్‌గా వున్న ఆ దుస్తుల వెనుకనుంచి

కొట్టవచ్చినట్లు కనిపించే ఆమె వంపు సొంపులు వారి గొంతులు ఎండిపోయేటట్లు చేస్తున్నాయి.

వెయిటర్ కాఫీ తెచ్చి ఆమె ముందు పెట్టాడు. "ఇంకా ఏమైనా కావాలా?" అన్నాడు అక్కడినుండి కదలకుండా.

అతని ఉచ్చారణ బిందుకు అర్ధంకాలేదు. ప్రశ్నార్ధకంగా చూసింది. ఆ చూపును మరో విధంగా అర్ధం చేసుకొని అక్కడి నుండి జారుకున్నాడు ఆ వెయిటర్.

కాఫీ సిప్ చేస్తూ...తన చూట్టూవున్న వారిని పరిశీలించసాగింది బిందు. అనేక రకాల వ్యక్తులు...వివిధ రకాల వయస్సు కలిగినవారు...ఆడ...మగ...ఎందరో ఉన్నారు. వారందరిలోనూ...ఒక మూలగా...హోటల్ మఖధ్వారం వైపు చూస్తూ కూర్చున్న వ్యక్తి ఒకతను బిందును ఆకర్షించాడు.

యాభై సంవత్సరాల వయస్సు వుంటుందతనికి. నలిగిపోయిన కాకీపాంటు, బాగా దుమ్ముకొట్టుకొని ఉన్న తెల్లటి కోటు వేసుకున్నాడు.

జుట్టు రేగిపోయివుంది. నిద్రలేనట్లు కళ్ళు ఎర్రబడి...ముఖం పీక్కుపోయి వుంది.

ఎడమ చేతికొక ఖరీదయిన రిస్ట్ వాచ్ వుంది. నిముషాని కొకసారి దానివంక...ముఖద్వారం వంకా చూస్తున్నాడు.

అతని ప్రవర్తన బిందుకు వింతగా కనిపించింది. అతన్ని మరి కొంతసేపు పరిశీలించాలని నిశ్చయించుకొని ప్రక్కనే పోతున్న సర్వర్‌ని పిలిచి మరో కాఫీ తెమ్మని చెప్పింది.

అతను తెచ్చిన కాఫీ నెమ్మదిగా సిప్ చేస్తూ మరో పావు గంట గడిపింది. ఆ వ్యక్తి లక్షణాల్లోనూ....ప్రవర్తనలోనూ మార్పు ఏమీ కనిపించలేదు. పైపెచ్చు అతని ఖంగారు నిముష నిముషానికి ఎక్కువ కాసాగింది.

చూసి చూసి విసుగుచెంది...లేచి నిలబడింది బిందు. బిల్లు తీసుకొని కాష్ కౌంటర్ దగ్గిరికి వచ్చింది. ఆమె బిల్లు చెల్లిస్తూనే ఉంది....ఇంతలో బయటి నుంచి యిద్దరు పోలీస్ యినస్పెక్టర్లు లోనికి వచ్చారు. కాఫీ తాగిపోదామని వారి ఉద్దేశ్యం. కాని వారిని

చూడగానే....నలిగిపోయిన దుస్తులు ధరించిన వ్యక్తి ఖంగారుగా కుర్చీలోనుంచి లేచాడు. బిల్లు కూడా చెల్లించకుండా ఆ యినస్పెక్టర్ల మధ్య నుంచి రోడ్డు మీదికి పరుగుతీశాడు.

అతని భుజం తగిలి బిందు కౌంటర్ మీదికి తూలిపడింది. ఆమె సర్దుకొని నిలబడేంటంతలో...రోడ్డుమీద కెవ్వుమన్న కేక వినిపించింది.

ఒక లారీ సడన్ బ్రేకుతో ఆగినట్లు కీచుమనే వికృత శబ్దం వినవచ్చింది. పేవ్‌మెంట్లమీద నిలబడిన వారందరూ గుంపులు గుంపులుగా ఒక ప్రదేశంలో గుమికూడటం ప్రారంభించారు.

లోపలికి వచ్చిన యినస్పెక్టర్లు...మళ్ళీ బయటికి వెళ్ళారు. వారితోపాటు తను గూడా అటుపోయింది బిందు.

పసుపురంగు బెంజిలారీ ఒకటి రోడ్డు మధ్యగా ఆగి వుంది. దాని - ముందు చక్రాల కింద పడివున్నాడు నలిగిపోయిన దుస్తుల వ్యక్తి. ఒక్క తల మాత్రం పచ్చడి కాకుండా మిగిలింది. అంతే.

సాధారణమైన యాక్సిడెంట్ అది. తప్పు ఎవరిదయినా అలాంటివి రోజుకు ఎన్నో జరుగుతూనే వుంటాయి.

అందుకు...ప్రజలందరూ అంత వింతగా గుమిగూడటం దేనికి అనుకుంటూ ముందుకు వెళ్ళిన బిందుకు...కళ్ళు తిరిగినంత పని అయింది.

చనిపోయిన వ్యక్తిని గురించి ఎవరూ పట్టించుకోవటం లేదు. అతని చుట్టూ చెల్లాచెదురుగా పడివున్న డబ్బుకోసం తొక్కిసలాడుకుంటున్నారు.

వందలు కాదు...వేలుకాదు...లక్షల సంఖ్యలో ఉందా కరెన్సీ. కొత్తగా ఫెళఫెళలాడుతున్నాయి నోట్లు. ఒక నేషనలైజ్డ్ బాంక్ ని కొల్లగొట్టి, డబ్బునంతా నడివీధిలో కుమ్మరించినట్లు కనిపిస్తోంది ఆ దృశ్యం.

పోలీస్ యినస్పెక్టర్లు...ప్రజలను దూరంగా వుంచటానికి...ఆ డబ్బును సంరక్షించటానికి విఫలప్రయత్నం చేస్తున్నారు.

తను గూడా ఓ రెండు నోట్లను తీసుకుందామని ప్రయత్నించింది బిందు. కాని ఆమెకా అవకాశం లభించలేదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=292**